క్లుప్తంగా

'2008 డీఎస్సీలో అన్యాయం'

బూర్గంపాడు: ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారుల తప్పిదాలతో 2008 డీఎస్సీ అభ్యర్థుల జాబితాలో 200మంది గిరిజన అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని గ్వార్ భాయ్ ట్రైబల్ సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు ఆరోపించారు. బూర్గంపాడులో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో ప్రకటించిన జాబితా ఒక రకంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జాబితా ఒక రకంగా ఉందని, దీనిపై ఆధారాలు చూపించినప్పటికీ విద్యాశాఖలో చలనం లేదని ఆరోపించారు. అన్యాయం జరిగిన అభ్యర్థుల తరుపున పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

బూర్గంపాడు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని బూర్గంపాడులోని జక్కం పెద్దబుచ్చయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్ జక్కం లోకేశ్వర రావు అన్నారు. కళాశాలలో శనివారం జరిగిన ఫేర్‌వెల్ డేలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చదువుకుంటేనే ఏ రంగంలోనైనా రాణించే అవకాశాలుంటాయని, మంచి భవిష్యత్ కోసం విద్యార్థులు ఇష్టపడి చదువులు కొనసాగించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిలాదేవి, బీవీ వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, మోహన్, అధ్యాపకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మోడెం కొట్టే పనులు చేపట్టాలి

చర్ల: తునికాకు సేకరణలో ఆకు అధికంగా రావాలంటే ముందుగా మోడెం కొట్టే పనులు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనగా చర్ల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. అనంతరం మోడెం కొట్టే పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగారెడ్డి మాట్లాడారు. కార్యక్రమాలలో జిల్లా నాయకులు కెచ్చెల కల్పన, దాసరి సాయి, మునిగెల శివప్రశాంత్, సుజాత మండల నాయకులు సరళ, లక్ష్మక్క, కృష్ణ, నాగరాజు, రాజశేఖర్, రామచిట్టి పాల్గొన్నారు.

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

బూర్గంపాడు: లక్ష్మీపురం గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేసింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా బాదం నాగిరెడ్డి, కార్యదర్శిగా చింతా వెంకటనాగిరెడ్డి, కోశాధికారిగా పాశం రాజశేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఏరువ మురళి, పోతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కోట సంతోష్‌రెడ్డి, పోతిరెడ్డి గోవిందరెడ్డి, దుగ్గు ఆదిరెడ్డి, కొనకంచి రాంబాబు, గడ్డం వెంకన్న, తాటికొండ ఆంజనేయులు, మడకం గణేష్, బొడ్డు వెంకటనాగిరెడ్డి, ఆలయ పూజారిగా రవిశర్మ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమతులు రద్దు చేయాలి

టేకులపల్లి: విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారిన ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థల అనుమతులు రద్దు చేయాలని పీడీఎస్యూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు మస్తాన్, రాజేష్‌లు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. శ్రీ చైతన్య యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ర్యాంకుల పేరుతో శారీరకంగానూ, మానసికంగానూ విద్యార్థులను ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని, అరెస్ట్ చేసిన తమ నాయకులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీఎస్పీలో చేరిక

చర్ల: మండల కేంద్రంలోని నాయకుల కాలనీకి చెందిన వివిధ పార్టీల 15 కుటుంబాల వారు శనివారం బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంలగా కాలనీలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ తడికల శివకుమార్.. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. బీఎస్పీ ప్రజల పక్షాన ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులవుతున్న జనం.. బీఎస్పీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, కార్యదర్శి చల్లగుండ్ల సతీష్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు చెన్నం మోహన్, మండల కార్యదర్శి నక్కా సాంబ్య పాల్గొన్నారు.

ఇది మన అరుణాచలం..

సండే స్పెషల్



చిన్న అరుణాచల దేవాలయం..



ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం

- మహాశివరాత్రికి ఆలయంలో ఏర్పాట్లు
- ప్రాంగణంలో వివిధ రూపాల్లో శివలింగాలు
- ఆకట్టుకుంటున్న సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం

తమిళనాడులోని తిరువణ్ణామలైలో ఉన్న అరుణగిరిని దర్శించుకునేందుకు భక్తులు తపించిపోతుంటారు. అయితే వ్యయప్రయాసల కోర్చి అంతదూరం వెళ్లడం అందరికీ సాధ్యమయ్యే పని కాదు. కానీ ఆ కోరిక మరోరూపంతో తీరుతోంది. అచ్చం అరుణాచలం తరహాలోనే ఉండే దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురంలో చిన్న అరుణాచలం ఆలయాన్ని దర్శించుకుని, భక్తులు అరుణాచలమే వెళ్లిన అనుభూతిని పొందుతుంటారు. అటువంటి చిన్న అరుణగిరి వద్ద ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి పండుగకు ఏర్పాట్లు చేస్తున్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం గ్రామంలో గల శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం సహస్రలింగం చిన్న అరుణాచల దేవాలయం నిత్యం భక్తులతో కిటకిటలాడుతోంది. భద్రాచలం నుంచి పర్ణశాలకు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన ఈ ఆలయానికి నిత్యం భక్తుల రద్దీ పెరుగుతోంది. శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. భద్రాచలం వచ్చిన ప్రతి భక్తుడు పర్ణశాలకు కూడా వెళ్తుంటారు. దీంతో చిన్న అరుణాచలంకు సైతం భక్తుల తాకిడీ భాగా పెరిగింది. 1008 శివలింగాలతో పాటు ఆపీతకుచలాం బాదేవి (పార్వతి) కొలువైన గర్భగుడిని అరుణగిరిగా భావిస్తూ ఇక్కడ భక్తులు ప్రదక్షిణ చేస్తున్నారు. ఈ గర్భగుడి చుట్టూ అరుణాచలం తరహాలోనే అష్ట దిక్పాలకులతో పాటు సూర్యచంద్రులు పూజించిన శివలింగాలను ప్రతిష్ఠించారు. గర్భగుడినే అరుణగిరిగా భావిస్తూ ప్రదక్షిణ చేసే భక్తులు ఈ లింగాలకు అభిషేకం చేసుకోవచ్చు. ఆలయ ముఖద్వారం దగ్గర మలేషియాలో ప్రసిద్ధి చెందిన సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం తరహాలో ఇక్కడ ఏర్పాటు చేసిన 21 అడుగుల సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం భక్తులను ఎంతగానో అకట్టుకుంటుంది.

భక్తులే స్వయంగా అభిషేకం..

ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగాలకు భక్తులే స్వయంగా అభిషేకాలు చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సోమ్నాథ్, మల్లికార్జున, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, వైద్యనాథ్, భీమశంకర్, రామేశ్వరం, నాగేశ్వరం, కాశీ విశ్వనాథ్, త్రయంబకేశ్వర్, కేదార్ నాథ్, ఘృశ్నేశ్వర్ జ్యోతిర్లింగాలు ఇక్కడ ఉండడంతో ఈ క్షేత్రానికి వచ్చిన భక్తులు దర్శించుకుని తమ చేతులతో అభిషేకాలు చేసుకుంటారు. వీటితో పాటు శ్రీపాద లింగం, శ్రీచక్ర లింగం, పంచముఖ లింగం, పాతాళ లింగం తదితర 42 లింగాలను దర్శించుకునే అవకాశం కూడా భక్తులకు కలుగుతుంది.

మహాశివరాత్రి ప్రత్యేక పూజలు..

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో ఉదయం తెల్లవారు జాము నుంచి భక్తులే విశేషంగా అభిషేకాలు చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.అలాగే రాత్రి 8గంటల నుంచి లింగోద్భవ కాలం రాత్రి 12 గంటల వరకు మహాన్యాస పూర్వక-ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. రాత్రి 2గంటలకు కల్యాణం చేపడుతారు.

క్షయ నిర్మూలనకు కృషి చేయాలి

మణుగూరురూరల్: ప్రతీ ఒక్కరూ క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిశాంత్‌రావు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న వంద రోజుల నిక్షయ్ షివిర్ ముమ్మర కృషి కార్యక్రమంలో భాగంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఆదివాసీ గిరిజన గ్రామమైన రేగులగండిలో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత అనుమానితులను గుర్తించి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిశాంత్‌రావు మాట్లాడుతూ.. విపరీతమైన దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడలో రక్తం పడడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు వెంటనే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన వైద్యశిబిరంలో గ్రామస్తులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, కృష్ణ,రవి, ఏవీ లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ ఇంధిర, శారద పాల్గొన్నారు.



చికిత్స అందిస్తున్న వైద్యాధికారి శివకుమార్

వృద్ధులు పసిపిల్లలతో సమానం

భద్రాచలంటౌన్: వయస్సు పెరిగిన తరువాత ప్రతిఒక్కరూ వృద్ధాప్యంలో పసిపిల్లలుగా మారిపోతారని, వారిని వృద్ధాశ్రమంలో వదిలేయడం సరైన విధానం కాదని భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ సూచించారు. భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని మానవ సేవ వాలంటరీ ఆర్గనైజేషన్ వృద్ధాశ్రమాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసలితనంలో పిల్లలు బలవంతంగా ఈ అనాథ ఆశ్రమంలో ఉంచినట్లయితే, ఆ విషయాన్ని తమకు తెలియజేస్తే న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. ఆశ్రమ నిర్వహుకురాలు సరోజినీతో పాటు ఆమె కుటుంబాన్ని న్యాయమూర్తి అభినందించారు. అనంతరం వృద్ధులకు ఫ్రూట్ జ్యూస్‌లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ ఎమ్‌వీ రమణ రావు, సీహెచ్ అంబేడ్కర్, పేరాల వెంకటేశ్వర్లు, బండారు రమేష్, సంతోష్ సాధన పల్లి సతీష్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నాగమణి



బూర్గంపాడు: నాగమణిని అభినందిస్తున్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

బూర్గంపాడు: పినపాక నియోజకవర్గ బీ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బూర్గంపాడుకు చెందిన బర్ల నాగమణి మరోసారి నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమెకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు నియామకపు పత్రాలను అందించారు. తనపై నమ్మకంతో తిరిగి బాధ్యతలు అప్పగించిన జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలంబ, రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

ములకలపల్లి అధ్యక్షురాలిగా జయసుధ..

ములకలపల్లి: ములకలపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆనందపురం గ్రామానికి చెందిన గుర్రం జయసుధ నియమితులయ్యారు. ఈ మేరకు గాంధీభవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్నకు, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కమ్యూనిస్టు మొదటితరం నాయకుడి మృతి



వీరారెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న కూనంనేని సాంబశివరావు

అశ్వాపురం: కమ్యూనిస్టు మొదటి తరం నాయకుడు మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన తిప్పారెడ్డి వీరారెడ్డి(95) అనారోగ్యంతో బాధపడుతూ.. శనివారం మృతి చెందారు. వీరారెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో క్రియాశీలకపాత్ర పోషించి సుదీర్ఘ కాలం పాటు ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించాలని తెలిపారు. కమ్యూనిజం, మార్క్సిజం తను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎర్రజెండా వీడని కమ్యూనిస్టు యోధుడుగా వీరారెడ్డి స్థానికులకు సుపరిచితుడు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు మొండికుంటలో వీరారెడ్డి మృతదేహానికి అరుణపతాకం కప్పి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వీరారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుట్ర పన్నారు..

అశ్వాపురం: కొందరు వ్యాపారులు చేస్తున్న అక్రమాలకు సహకరించడం లేదని కావాలనే ఏఓ సాయిశంతన్‌కుమార్‌ను ఏసీబీ కేసులో అక్రమంగా ఇరికించారని మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సూదిరెడ్డి సులక్షణ అన్నారు. శనివారం అశ్వాపురంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో గత ఆరు సంవత్సరాలుగా రైతులకు 24 గంటలు సేవలు అందించి నిజాయితీగా పని చేసిన ఏఓను కొందరు స్వార్థపరులు అన్యాయంగా ఏసీబీ కేసులో బలిచేశారన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని, లేదంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని అన్నారు.

పాలిథిన్ కవర్లు నిషేధం

మణుగూరుటౌన్: మున్సిపాలిటీలోని వ్యాపారులు పాలిథిన్ కవర్లు, ఫ్లెక్సీలు వాడకాన్ని ప్రజారోగ్యం దృష్ట్యా నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతీ షాపును ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, పాలిథిన్ కవర్లు లభ్యమైనా ఫ్లెక్సీలు కనిపిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు రూ.25వేలు అపరాధం కింద వసూలు చేస్తామని తెలిపారు. నిషేధంపై వ్యాపారులు సహకరించాలని ఆయన ప్రకటనలో కోరారు.

గోపురం నిర్మాణానికి విరాళం

పినపాక: మండల పరిధిలోని తోగూడెం గ్రామంలోని అతి పురాతనమైన విజయ విఘ్నేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయం గోపురం నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన ఇందుకూరి శ్రీనివాసరాజు దంపతులు రూ.లక్ష 116 విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం ఆలయ కమిటీ సభ్యులకు ఆన్లైన్ ద్వారా డబ్బులు పంపించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు.

జీతాల పెంపునకు వినతి

మణుగూరుటౌన్: ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జీతాల పెరుగదలకు తోడ్పడాలని కోరుతూ కాంట్రాక్ట్ కార్మికుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్ శనివారం ఓబీ కంపెనీ ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడానేజ కార్యక్రమంలో సంఘం మణుగూరు ఓసీ షిట్ సెక్రటరీ గోపాల్, వరదల సమ్మయ్య, బాషబోయిన రవికుమార్, రాంచందర్, మహాలక్ష్మి షిట్ సెక్రటరీ శ్యాంకుమార్, ఓసీ-2 దుర్గా కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

చర్ల: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వరంగల్‌లోని ఎంజీఎం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడి వైద్య ఖర్చుల కోసం 'మీ కోసం మేమున్నాం' సహాయక కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. దాతల ద్వారా సేకరించిన రూ.15 వేలను ఆ కుటుంబానికి అందించింది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాశ్ మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దొడ్డి తాతారావు, దొడ్డా ప్రభుదాసు, దొడ్డి సూరిబాబు, బీవీ ప్రతాప్, తాండవ రాయుడు, వానపల్లి హరిప్రసాద్, తిరువాయిపాటి రాజేష్, దొడ్డి రామ్మోహన్, శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపించాలి

గుండాల: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పనిచేసిన మాజీ టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్శి అయిన పన్నాల గోపాల్ రెడ్డిని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీజేఎస్ రాష్ట్ర నాయకుడు గోపగాని శంకరావు కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గురుకుల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా విఠల్ అన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ నాగేశ్వరావు, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు, బెల్లం కొండ నాగేశ్వరరావు, పాల నరేష్, గొల్లపల్లి రమేష్ పాల్గొన్నారు.

సేవలు స్ఫూర్తిదాయకం

మణుగూరురూరల్: స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఏరియాలోని పీవీకాలనీ సింగరేణి పాఠశాలలో శనివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ థింకింగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి డీజీఎం(పర్సనల్) రమేష్ ముఖ్య అతిథిగా హాజరై వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బడేన్ పావెల్ చిత్రపటానికి పూలమాల వేసి పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు సర్వమత ప్రార్థన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో డీజీఎం(పర్సనల్) మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను స్థాపించి మానవ జాతికి చేసిన సేవలకు గాను రాబర్ట్ బడేన్ పావెల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏడాది ఫిబ్రవరి 22న వరల్డ్ థింకింగ్ డేను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం శాంతి ప్రగతి యాత్రను జీఎం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కల్యాణి, స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ బి.సరిత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శాంతియాత్ర ర్యాలీని ప్రారంభిస్తున్న డీజీఎం(పర్సనల్) రమేష్

కనీస మద్దతు ధర కల్పించాలి

ములకలపల్లి: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మాధారం గ్రామంలో సీఐటీయూ, తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మండల కార్యదర్శి మాలోతు రావూజా, రైతు సంఘం మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధు, గోపగాని లక్ష్మీనర్సు శ్రీరాములు, ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న పురోహితులు

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలో ఉన్న వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు ప్రసాదచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోత్సరణ నడుమ కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ మేనేజర్ పీవీ రమణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పదవీ విరమణ ఉద్యోగికి సత్కారం



డైరెక్టర్ (పీఅండ్‌పీ) దంపతులను సన్మానిస్తున్న ఏరియా జీఎం, అధికారులు

మణుగూరుటౌన్: సుదీర్ఘకాలం పనిచేసి డైరెక్టర్ (పీఅండ్‌పీ)గా ఇటీవల పదవీ విరమణ పొందిన జి.వెంకటేశ్వరరెడ్డి, సునీత దంపతులను శుక్రవారం రాత్రి బంగ్లాస్ ఏరియాలోని ఇల్లెందు క్లబ్‌లో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మాట్లాడుతూ.. వెంకటేశ్వరరెడ్డి 1983లో ఓవర్‌మెన్‌గా సింగరేణి చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ 2006 జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించారని తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ.. బొగ్గు రవాణా, ఉత్పత్తిలో మణుగూరు ఏరియా పేరును చిరస్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగరేణి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉత్సవానికి తరలిరండి

దమ్మపేట: మండలంలోని నాచారంలో గుట్టపై ఉన్న శ్రీజగదాంబ సహిత జయలింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న ఉత్సవ కార్యక్రమాలకు తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యుడు యర్రగొర్ల రాధకృష్ణ శనివారం ఓ ప్రకటనలో కోరారు. మార్చి 26, శివరాత్రి రోజున ఆలయంలో వేకువ జాము నుంచే గణపతి పూజ, మహాన్యాసం, రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి సమయంలో స్వామివారి కల్యాణం, లిగోద్భవం జరుగుతుందని తెలియజేశారు. సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, ఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాధకృష్ణ ప్రకటనలో కోరారు.

విద్యార్థుల మేధస్సుకు పదును

అన్నపురెడ్డిపల్లి(చండ్రుగొండ): బాలమేళా లాంటి కార్యక్రమాలతో విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టినట్లవుతుందని మాజీ ఆర్‌జేడీ సరోజినిదేవి అన్నారు. మండలంలోని ఎర్రగుంట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల బాలమేళా కార్యక్రమం రాజాపురం పాఠశాలలో శనివారం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలోని 13 పాఠశాలల విద్యార్థులు బోధనోపకరణలకు సంబంధించి రూపొందించిన నమూనాలు విద్యార్థుల మేధాశక్తికి అద్దం పట్టాయి. ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు ఏ.వెంకటేశ్వరరావు, చల్లా భాస్కర్, రమేష్, ఎం.వ సుంధర, భూక్య శ్రీను, కృష్ణ, రవి, నాగేశ్వరరావు, సీతారాం, పుల్లయ్య పాల్గొన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామ పంచాయతీ సిబ్బంది గడిచిన నెల రోజులుగా చెత్త సేకరణలో తీసుకువచ్చిన మర్పునకు సంబంధించి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి సోమవారం, బుధవారం, గురువారం, శనివారం, ఆదివారం మాత్రం తడి చెత్తను ఆటోలలో వేయాలని, పొడి చెత్తను మాత్రం వారంలో రెండు రోజులు.. అంటే మంగళవారం, శుక్రవారం వచ్చే చెత్త వాహనాలలో వేయాలని సూచించారు. హానికర చెత్తను ప్రతి రోజూ వేయాలని ఆ కరపత్రాలలో పొందుపరిచి అవగాహన కల్పించగా, ఈ ప్రక్రియను శనివారం నుంచి అమలలోకి తీసుకుని వచ్చారు. పట్టణ ప్రజలు అంతా తప్పనిసరిగా ఈ ప్రక్రియను ద్వారానే రోజు వారి చెత్తను ఆటోల్లో వేయాలని గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆరోగ్యంపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ దీపిక

అశ్వారావుపేటరూరల్: యుక్త వయస్సులో ఉండే యువతులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ సంధ్యాల దీపిక అన్నారు. శనివారం అశ్వారావుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ.. యుక్త వయస్సులో యువతులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.నరసింహారావు, సాహెద పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

అశ్వాపురం: ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సీపీఐ పార్టీ సీనియర్ నాయకురాలు గణేశుల అంబోజమ్మ కుటుంబాన్ని శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. అంబోజమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబిర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రభ పాల్గొన్నారు.

హామీలు, గ్యారంటీల అమలులో విఫలం

మణుగూరుటౌన్: ఎన్నికల సమయాన చేసిన హామీలు, ఇచ్చిన గ్యారంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు విమర్శించారు. మణుగూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి జీతభత్యాల మీద పాలకులకు అవగాహన లేకపోగా, సీఎం రేవంత్‌రెడ్డి హామీలను విస్మరించి కుర్చీని కాపాడుకోవడంపైనే దృష్టి సారించారన్నారు. ఇసుక విషయంలో ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ట్రాక్టర్లు సీజ్ చేస్తున్నారని, బూర్గంపహాడ్‌లో ఏడు ఇసుక క్వారీలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. అలాగే, నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు మంజూరైనా పనులు చేయించలేని పరిస్థితి నెలకొందని, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత ఏర్పడిందని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, నాయకులు కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్, పోశం నర్సింహారావు, అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రవి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న రేగా కాంతారావు, నాయకులు